నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 12 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా

# సివి.శ్రీనివాసులు



సివి శ్రీనివాసులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్

**కల్లూరు,మేజర్ న్యూస్ :** ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సివి శ్రీనివాసులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సివి శ్రీనివాసులు సీనియర్ న్యాయవాదిగా, కర్నూలు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ప్రభుత్వం నుండి ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉత్తర్వులు రావడంతో నేడు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సీనియర్,జూనియర్,మహిళా న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.

- అటవీ మార్గంలో గుర్తించిన 12 ప్రదేశాల్లో మౌలిక వసతులు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- నల్లమల అటవీ మార్గంలోని కాలినడకన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ,జేసి

**ఆత్మకూరు, శ్రీశైలం మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా క్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణీయా పేర్కొన్నారు. మంగళవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు,పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా,జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్,దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ. శ్రీనివాసరావు,డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్‌తదితరులు కలెక్టర్‌వెంట ఉన్నారు. తుమ్మల బైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ మిగతా 2లో

## శ్రీశైల మహా క్షేత్రానికి కాలినడకన వచ్చే భక్తులకు

# విస్తృత ఏర్పాట్లు



పాదయాత్ర భక్తులతో సంభాషిస్తున్న జిల్లా కలెక్టర్

## అడుగంటుతున్న శ్రీశైల జలాశయం

# నీటి నిల్వలు



852 అడుగుల నీటిమట్టం వద్ద శ్రీశైలం డ్యామ్ దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. రోజు రోజుకు క్రమంగా నీటిమట్టం తగ్గుతుంది. ఏడాది ఊహించని విధంగా శ్రీశైలం జలాశయానికి వేగంగా వరద నీరు వచ్చి చేరినప్పటికీ అంతే వేగంతో రిజర్వాయర్ లోని నీరు ఖాళీ అవుతుంది.దీంతో రాయలసీమ రైతాంగం వేసవికి ముందే ఇటువంటి పరిస్థితి రావటంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే జలాశయంలో సగానికి మించి నీటి నిల్వలు పడిపోతుంటే వేసవికాలంలో తాగు సాగునీటి కష్టాలు తప్పవని నిరాశ చెందుతున్నారు..శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 852 అడుగులకు చేరింది.జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 84.6615 టీఎంసిల నీరు నిల్వగా ఉంది. డ్యామ్ బ్యాక్ వాటర్ ద్వారా సోమవారం ఉదయం 6 గంటల మిగతా 2లో

- రూ.2,458 కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## ఏరో ఇండియాతో

# ఏపీ ఒప్పందాలు



2లో

## మత్తు పదార్థాల వినియోగాన్ని

# అరికట్టండి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో గంజాయి సాగు,మత్తు పదార్థాల సరఫరా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశాన్ని మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

## మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ

# హెల్మెట్ ధరించాలి

- అహోబిలంలో సందడి చేసిన హీరో సాయి ధరమ్ తేజ్



అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** రోడ్డుపై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మేనల్లుడు సినిమా హీరో సాయి ధరమ్ తేజ్‌అన్నారు.సినీహీరో సాయి ధరమ్ తేజ్ మంగళవారం అహోబిల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆయన రాకతో జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, మిగతా 2లో

సూర్య

బుధవారం | 12 ఫిబ్రవరి 2025

## అడుగంటుతున్న శ్రీశైల జలాశయం నీటి నిల్వలు

(మొదటి పేజి తరువాయి)

నుండి మంగళవారం ఉదయం 6 గంటల మధ్యలో ఇతర ప్రాజెక్టులకు 6,651 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అందులో తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి 192 క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ ఎస్ కు 1,620 క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్లో నీటి ఆవిరి రూపంలో 311 క్యూసెక్కుల నీరు ఆవిరైంది. 24 గంటల వ్యవధిలో ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 0.117 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు.

## ఏరో ఇండియాతో ఏపీ ఒప్పందాలు

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఏపిఈడిబి) అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అని చెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతే కాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్.ఎఫ్.సి.ఎల్ స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బెంగుళూరులో పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎన్. యువరాజ్ ఐఏఎస్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, ఐటిఈ మరియు సి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, జిఓఏపి మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారుల–స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి. భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉంచుతుంది. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.

## అక్రిడేషన్లపై ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడాలి

- ఇంత వరకు కొత్త అక్రిడేషన్లకు జీవో విడుదల కాకపోవడం బాధాకరం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వద్ద దస్త్రం
- విలేకరుల సమావేశంలో ఏపిడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు



మాట్లాడుతున్న ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత పాత్రికేయులకు అక్రిడేషన్లపై ఇచ్చిన మాటకు కట్టుబడాలని ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ల గడువు గత ఏడాది డిసెంబర్ 31 నాటికి గడువు ముగిసిందన్నారు. కూటమి ప్రభుత్వం అక్రిడేషన్ లేకుండానే కొంతకాలం పొడగించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలియడంతో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలిశామన్నారు. కూటమి ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ ఇస్తామని చెప్పడాన్ని ఎపియుడబ్ల్యూజే స్వాగతిస్తుందన్నారు. ప్రస్తుతం రెండు నెలల గడువుతో అక్రిడేషన్లను పొడగించారన్నారు. ఫిబ్రవరి 28 నాటికి గడువు ముగుస్తుందని, ఇంత వరకు జీవో విడుదల కాలేదన్నారు. మంత్రి పార్థసారధిని కలసినప్పుడు జీవో విడుదలకు సిద్ధంగా ఉందని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు జీవో విడుదల కాకపోవడానికి తమ వద్దకు ఒక అంశం వచ్చిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అక్రిడేషన్ ఫైల్‌ను ఇంత వరకు చూడకపోవడమే ఇందు కారణంగా తెలుస్తుందన్నారు. అందు కోసమే ఆ దస్త్రం బయటకు రాలేదని అంటున్నారన్నారు. ఎపియుడబ్ల్యూజే ఉప ముఖ్యమంత్రిని కలసినప్పుడు నారా లోకేష్‌కు ఫోన్ చేసి చెప్పారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిని కలసి అక్రిడేషన్ అంశాన్ని ప్రస్థావించినప్పుడు ఐ అండ్ పిఆర్ శాఖ ఉన్నతాధికారులను పిలిపించి అక్రిడేషన్ గడువును పెంచుతూ కొత్త జీవోను విడుదల చేయాలని ఆదేశించారన్నారు. కానీ ఇంత వరకు జీవో విడుదల కాలేదన్నారు. అక్రిడేషన్ దస్త్రం మంత్రి నారా లోకేష్ పరిశీలించకపోతే తప్పు ముమ్మాటికి ఆయనదే అవుతుందన్నారు. వెంటనే దీనిపై దృష్టి పెట్టి జర్నలిస్టులలో అర్హులైన వారందరికి కొత్త అక్రిడేషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా సమాచార శాఖ ఇందులో పూర్తిగా విఫలమైందన్నారు. సమాచారశాఖ డైరెక్టర్ ఆ శాఖ కార్యాలయంలో జర్నలిస్టులకు యూనియన్ నాయకులకు అందుబాటులో ఉండక పోవడమే కారణమన్నారు. డైరెక్టర్ కార్యాలయానికి సరిగ్గా రాకపోవడమే ఆలస్యానికి కారణంగా తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా డైరెక్టర్ పాత్రికేయుల అక్రిడేషన్ దస్త్రాన్ని పరిశీలించాలని కోరారు. మంత్రి పార్థసారధి మరోసారి ముఖ్యమంత్రిని కలసి అవసరమైన మంత్రుల తో మాట్లాడి మార్చి 1 నాటికి కొత్త అక్రిడేషన్లు ఇచ్చే వ్యవహారంలో ప్రభుత్వం ముందుకు వెళ్ళకపోతే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు రోడ్డు ఎక్కితే అందుకు సమాచార శాఖ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

## శ్రీశైల మహా క్షేత్రానికి కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ..వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షెడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకుజిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకు వచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి



కాలినడక మార్గాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

(మొదటి పేజి తరువాయి)



జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎగువ అహోబిలం చేరుకున్న ఆయన స్వయంభూగా వెలసిన శ్రీ నరసింహ స్వామిని, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దిగువ అహోబిలంలో కొలువు దిరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో హీరో సాయి ధరంతేజ్‌ను ఆలయ ప్రధానార్చకులు కిడాంబీ వేణుగోపాల ఆచార్యులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోజు నేను హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్లనే నేను ఈరోజు బ్రతికి ఉన్నానన్నారు. అందువల్ల రోడ్లపై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రస్తుతం సంబరాల్లో ఏటిగడ్డ అనే సినిమాలో నటిస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ అంటే అభిమానం ఉంది కదా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సినిమాలే జీవితమని, రాజకీయాలకు వచ్చే అవకాశం లేదన్నారు. నేను ఈరోజు గురించి మాట్లాడుతున్నాను కానీ రేపటి గురించి ఎలా మాట్లాడగలను అని ఆయన సమాధానం ఇచ్చారు. ఆయన రాకతో అహోబిలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**అహోబిలంలో సందడి చేసిన హీరో సాయి ధరంతేజ్.. :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన సినీ హీరో సాయి ధరంతేజ్ సందడి చేశారు. ఒకరోజు ముందే జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మేనల్లుడు సాయి ధరంతేజ్ అహోబిలం వస్తున్నాడన్న విషయాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు తెలియజేయడంతో జనసేన పార్టీ కార్యకర్తలు, సాయి ధరంతేజ్ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన చూసేందుకు వచ్చిన అభిమానులను ఆప్యాయంగా పలకరించి సందడి చేశారు.

## మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టండి

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ఇందుకు సంబంధించి శాశ్వతంగా ఉండే విధంగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు పాఠాల బోధన కోసం 600 పాఠశాలలను కనెక్ట్ చేస్తూ వర్చువల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని దాని ద్వారా జిల్లాలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. పొలాల్లో గంజాయి సాగుపై పూర్తి నిఘాను ఉంచాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పాఠశాలల్లో ఇప్పటివరకు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారు, ఆర్టీసి బస్సుల్లో ఎన్ని తనిఖీలు చేశారో నివేదికను అందచేయాలని డిఈఓ, ఆర్టీసి డిఎంలను ఆదేశించారు. నగరంలోని బంగారుపేట నివాసులకు జీవనోపాధి మార్గాలు కల్పించాలన్నారు. ఎక్సైజ్, బిసి సంక్షేమం, పోలీస్, డిఆర్‌డిఏ అధికారులు ఈ అంశంపై వారితో మాట్లాడి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల కల్పనపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం, సరఫరాపై పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి ఈగల్స్ అనే విభాగాన్ని చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని కళాశాలలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోఆర్డినేటర్స్‌గా నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు ఒక పోలీసును కోఆర్డినేటర్‌గా నియమిస్తున్నామన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు తరచూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లే బస్సులపై నిఘా ఉంచాలన్నారు. ఈ అంశంపై డ్రైవర్లు, కండెక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల, కలాశాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, టౌన్ డిఎస్పీ బాబుప్రసాద్, డిటిసి శాంతకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవి కృష్ణ, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింధు సుబ్రమణ్యం, ఎక్సైజ్ సూరింటెండెంట్ సుధీర్ కుమార్, రాయలసీమ, పుల్లారెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో రామ్స్ స్కూల్ ఆఫ్ కరాటే

## క్రీడాకారుల ప్రతిభ

**డోన్, మేజర్‌న్యూస్ః** ఈనెల 9వ తేది విజయవాడలోని చెన్నూపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 22వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో పట్టణానికి చెందిన రామ్స్ స్కూల్ ఆఫ్ కరాటే క్రీడాకారులు ప్రతిభ కనబరచడం గర్వంగా ఉందని కరాటే మాస్టర్, ఆయా స్కూళ్ళ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, డీన్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయా స్కూళ్ళలో ప్రతిబ చాటిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కరాటే మాస్టర్ రమణ మాట్లాడుతూ అండర్–13 కుమితి విభాగంలో సాత్విరెడ్డి బంగారు, తన్విరెడ్డి సిల్వర్, కట విభాగంలో బ్రౌంజ్, అండర్–11 కట విభాగంలో లౌక్యరెడ్డి బంగారు, నిఖిల్ సిల్వర్, పియూష్‌రెడ్డి బ్రౌంజ్, మనోజ్ఞ బ్రౌంజ్, అండర్–17 కుమితి విభాగంలో హేమంత్ బ్రౌంజ్, అండర్–14 కట విభాగంలో హిమతేజ్ బ్రౌంజ్, కుమితి విభాగంలో చరణ్‌దీప్ బ్రౌంజ్, కట విభాగంలో అభిరామ్, భానుప్రకాష్, బాలాజీలు బ్రౌంజ్ పతకాలు సాధించారు. విజేతలును ప్రముఖులు, కరాటే మాస్టర్లు అభినందించారు.

# అవినీతిమయమైన మున్సిపాలిటీలో సిట్ అధికారితో దర్యాప్తు చేయాలి

- వికలాంగులను దూషిస్తూ లంచం అడిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- గత పాలకులు 20ఏళ్లు దోచుకున్నారు
- మార్క్‌ఫెడ్ డైరెక్టర్, టీడీపీ నేత తులసిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో గత పాలకులు చేసిన అవినీతిపై సిట్ అధికారితో దర్యాప్తు చేయాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిని ఆయన చాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా జరిగిన అవినీతిని ఒక్కొక్కటి చెబుతూ ప్రశ్నల వర్షం కురిపించారు. కమిషనర్‌తో మీడియాతో మాట్లాడిన విషయాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ వాటర్‌వర్క్సులో పనిచేస్తన్న కోలా నాగరాజు నంద్యాలలో పనిచేస్తుండగా వెలుగోడుకు బదిలీ చేశారని పేర్కొన్నారు. ఈవిషయంపై కోలా నాగరాజు మున్సిపల్ ఇంజనీర్ గురప్ప యాదవ్‌ను కలవడంతో రూ.20వేలు డబ్బులు ఇస్తే ఇక్కడే ఉంటారని చెబుతూ కుంటి నాకొడకా అని దూషించారని పేర్కొన్నారు. మరో బాధితుడు మహేశ్వరరె డ్డిని సైతం ఎంఈ డిఈ నాగభూషణంరెడ్డి సైతం రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. మరో బాధితురాలు సుబ్బమ్మ ఉద్యోగ విషయంతో పాటు సీనియర్ పాత్రికేయుల షరీఫ్ బంధువుల డెత్ సర్టిఫికెట్ కోసం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారిని వాణి రెండు నెలలు ఆ కాగితం ఈ కాగితం అంటూ రెండు నెలలు తిప్పుకున్నారని అలాగే శానిటరీ అధికారి మురళీ చావు కబురు చల్లగా చెప్పారన్నారు. నాన్ అవైలబులిటీ సర్టిఫికెట్ ఇవ్వను నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అని పెడసరి సమాధానం ఇచ్చారన్నారు. నంద్యాల మున్సిపల్ అధికారులు ప్రజలకు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తనకు మార్కెట్‌యార్డు డైరెక్టర్ పదవి ఇచ్చారని అయితే ఆ అధికారి మాత్రం డైరెక్టర్ అయితే ఏంటీ ఎవరైతే నాకేంటీ మా పాలనలో తలదూర్చవద్దని అహంకారంతో మాట్లాడారని పేర్కొన్నారు. గత పాలకులు 20ఏళ్లుగా మున్సిపాలిటీలో రాంబధువుల్లా దోచుకున్నారని ఆరోపించారు. 2014లో ఎన్నికల సమయంలో తప్పిదాలు బయటపడతాయని మున్సిపాలిటీకి చెందిన పుస్తకాలు కాల్చివేశారన్నారు. కౌన్సిల్ తీర్మానం పుస్తకాలు కనిపించడం లేదని మీకు తెలుసా అని కమిషనర్‌ను ప్రశ్నించారు. 2019 నుంచి 2024వరకు 412పనులు జరిగాయని మొత్తం రూ.75కోట్ల 84లక్షలు పనులు జరిగాయని రికార్డుల్లో ఉందన్నారు. కొన్ని పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో 630 మంది పనిచేస్తున్న వారు ఏ ప్రభుత్వ హయంలో తీసుఉన్నారో వివరాలు అడిగారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి

ఆప్కాబ్, ఏజెన్సీ ప్రభుత్వం ద్వారా వీరిని నియమించామని కమిషనర్ సమాధానం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఇంటిలో పనిచేస్తున్న ప్రసాద్, శ్రీను, చెన్ రాయుడు మరికొంత మంది పనిచేయకున్నా నేటి వరకు జీతాలు ఇస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. టౌన్ ప్లానింగ్‌లో ఏడాదికి 150ఫైల్స్ వస్తాయని ఎల్‌టిపిలు దాదాపు 40మందిలో బెటర్ వ్యక్తిని ఎన్నుకుని ఫైల్స్ ఇస్తారని ఆరోపణలపై దృష్టి పెడతానని అన్నారు. శిల్పా ప్రముఖ అనుచరుడు పద్మశ్రీ సుబ్బరాయుడు కరోనా సమయంలో టిడ్కో గృహాల్లో కరోనా సోకిన వారికి మంచినీళ్లు అందించారని రూ.2కోట్ల బిల్లులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మున్సిపల్ పార్క్‌లో చిన్నచిన్న వ్యాపారాలు ఖాళీ చేయించారని యోగా సెంటర్‌పై ఆరోపణలు వస్తే ఎందుకు ఖాళీ చేయించలేదని టీడీపీ నాయకుడు మణికంఠ కమిషనర్ ను ప్రశ్నించారు. నంద్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న దోపిడీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకుని వెళతానని అన్నారు. వారం లోపు అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయపరంగా ముందుకు వెళతానని అన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఉన్నారు.

# ఎమ్మినెన్స్ సిగ్మా-2కె25 పోస్టర్ ఆవిష్కరణ



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్** :శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, బేసిక్ సైన్సెస్ విభాగం సంయుక్తంగా నిర్వహించ నున్న 14వ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎమ్మినెన్స్ సిగ్మా-2కె25 పోస్టర్ ఆవిష్కరణ వేడుక కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈపోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్లు మల్లికార్జునరావు, బి.శేషయ్య, డాక్టర్ సౌమ్య, హరితతో పాటు ఇతర విభాగాధిపతులు కూడా హాజరయ్యారు. ఈసదస్సు ఈనెల 28 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈటెక్‌ఫెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులకు రూ.లక్ష బహుమతి గెలుచుకొనే అవకాశం ఉందన్నారు. ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్, పరిశోధనలో సాంస్కృతిక, కళారంగంలో విద్యార్థులను ప్రోత్సహించడమే ఈసదస్సు లక్ష్యమని తెలిపారు.

# వలసలు నివారించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**:- జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త అనంతరత్నం మాదిగ**



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్:** పల్లెల్లో వలసలు నివారించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త అనంతరత్నం మాదిగ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ప్రజలు తరతరాలుగా వేసవి కాలం వస్తే అన్నమో రామచంద్ర అంటూ పక్క రాష్ట్రాలకు అంధ్ర ప్రాంతానికి వలసలు వెళ్లి బ్రతుకుతున్నారన్నారు. ప్రతి ఎలక్షన్ల ముందు రాజకీయ పార్టీల నాయకులు వలసలు నివారిస్తాం ప్రాజెక్టులు కడతాం మా మాటలు నమ్మండి అంటూ ఓట్లు వేయించుకుంటారు కానీ వారి వాగ్దానాలు నీటి మూటలేనని అన్నారు. గత ఎన్నికల ముందు లోకేష్‌బాబు యువగళం పాదయాత్రలో జిల్లా ప్రాంత ప్రజలు పిల్లపాపలతో ముసలి వారితో బ్రతకడానికి పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపి,ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా మన ప్రజలు వలసలు వెళ్లకుండ అసెంబ్లీ,పార్లమెంట్‌లో మన హక్కుల కోసం చర్చించి వలసలు నివారించాలని కోరారు.

# 27న బండలాగుడు పోటీలు

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఈ నెల 27వ తేదీన అంతరాష్ట్ర న్యూ కేటగిరి (ఏడు పల్ల) విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే పోటీలలో గెలుపొందిన వృషభ యజమానులకు రూ.60వేలు, రూ.40వేలు,రూ.30వేలు,రూ.20వేలు,రూ.10వేలు,రూ.8వేలు చొప్పున నగదు బహుమతులను అందచేయనున్నట్లు వెల్లడించారు. 28న పాల పల్ల విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలు అదేవిధంగా 28న పాల పల్ల విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించి విజేతలకు వరుసగా రూ.50వేలు,రూ.20వేలు,రూ.15వేలు,రూ. 10వేలు,రూ. 8వేలు,రూ. 5వేలు చొప్పున నగదు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. వృషభాల యజమానులు అదేరోజు ఉదయం 8గంటలకు నిర్దేశించిన ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వెల్లడించారు. మరిన్ని వివరాలకు రూ.9949659097, 9000849454ను సంప్రదించాలన్నారు.

# 11,12న ఢిల్లీలో జరిగే ధర్నాకు మద్దతుగా ఈపీఎఫ్ కార్యాలయం ముందు ధర్నా




ధర్నా చేస్తున్న ఏపి పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 11,12వ తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు మద్దతుగా కర్నూలు నగరంలో ఈపిఎఫ్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బిఎస్‌ఎన్‌ఎల్ అసోసియేషన్ నాయకులు యాకోబ్ అధ్యక్షత వహించారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు,సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11,12వ తేదీల్లో ఢిల్లీ నగరంలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆ ధర్నాకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ఈపిఎఫ్ కార్యాలయాల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కనీస పెన్షన్ నెలకు రూ. 9వేలు ఇవ్వాలని,ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని,హయ్యర్ పెన్షన్ ఆప్షన్ అందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా గ్లాస్ ఫ్యాక్టరీ పేపర్ మిల్లు,పాల డైరీ,బిఎస్‌ఎన్‌ఎల్ ఆర్టీసి కార్మికులు,జె శంకర్రావు,బి మోహన్,బి రామన్న,చంద్రశేఖర్‌రెడ్డి,చెన్నకేశవులు,నాగ గోపాల్,కెవి మురళీమోహన్‌రావు,వెంకటేశ్వర్లు,నరసింహులు,ఇసాక్,సయ్యద్‌వలి,సూర్య నారాయణదాసు,అబ్దుల్ సుభాన్‌లు పాల్గొన్నారు.

# భక్తుడి పర్స్ భద్రంగా అప్పగింత



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి దైవ దర్శనం నిమిత్తం వచ్చిన భక్తుడు పోగొట్టుకున్న పర్స్‌ను ఆలయ అధి కారులు భద్రంగా అప్ప గించారు. మంగళవారం వికారా బాద్ జిల్లా బాలంపేటకు చెందిన నాగి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మహానంది క్షేత్రానికి వచ్చారు. స్నానమాచరించి బయటికి వచ్చి చూసుకునే సరికి పర్స్ కనిపించకపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కోటయ్యకు సమాచారం అందించారు. సిసి కెమెరాల ఫుటేజ్ ద్వారా పరిశీలించి జారిపడిపోయిన పర్స్‌ను గుర్తించి ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి ద్వారా భక్తునికి అప్పగించారు. పర్స్‌లో రూ.35 వేలు నగదు ఉండగా అధికారుల చొరవతో పర్స్ అప్పగించడంతో భక్తుడు అధికారులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొవడంపై అవగాహన



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొవడం ఏలా కార్యక్రమంపై ఏపిఎస్‌డి ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు విఆర్ఓ భీమన్న గౌడ్ అధ్యక్షతన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రీజినల్ కమాండ్ దీపికా పాటిల్ ఆదేశాల మేరకు ఏపిఎస్‌పి కర్నూలు ఆర్.ఎస్.ఐ చంద్రశేఖర్ సూచనలు చేశారు. గుండెపోటు, విపరీతమైన వరద ఏవిధంగా సురక్షితంగా కాపాడాలో రిస్క్ టీం చేస్తూ, విద్యార్థులతో చేయించారు. అదేవిధంగా భూకంపాలు, నీలలో మునిగి ప్రమాదానికి గురైనప్పుడు ఏలా ప్రాణాలను కాపాడాలో, విద్యుత్ షాక్‌కు గురైనప్పుడు ఏలా ఎదుర్కొవాలో, బహుళ అంతస్థులో భవనాలను కూలినప్పుడు,మంటలు అంటుకున్నప్పుడు ఏలా కాపాడుకోవాలో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. బహుళ అంతస్థులలో ప్రమాదాలను విఎల్ఎం ( విక్టం లోకేష్ కెమెరా) ద్వారా ఏలా గుర్తించాలో, కనిపెట్టాలో కెమెరా ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు కమిటీ చైర్మన్ నరసింహులు, ఇంచార్జీ హెచ్ఎం విఠోబరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వీరేష్ రావు, భూషణం, ఈరన్న, అనురాధ, అరుణాదేవి, సంధ్యారాణి, పిడి నరసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.

# కారు, మోటర్ సైకిల్ ఢీ

**– ఒకరికి తీవ్ర గాయాలు**



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం గాజులపల్లి సమీపంలోని ఆంజనేయ కొట్టాల వద్ద కారు, మోటర్ సైకిల్ ఢీకొన్న సంఘటనలు వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ నుంచి సున్నిపెంటకు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ను ఢీకొనడంతో గాజులప ల్లెకు చెందిన జూటూరు నాగరాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలై నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి..



టిప్పర్ ఢీ కొనడంతో మృతి చెందిన పెద్ద సోమప్ప.

**సి.బెళగల్ క్రైమ్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామములో టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందారు.రాబడిన సమాచారం మేరకు పోలకల్ గ్రామం చింతలముని రంగస్వామి దేవాయలయం సమీపంలో నివసించే గుండ్రేవుల పెద్దసోమప్ప (55) ముడుమాల నుండి ఇసుక లోడుతో వస్తున్న టిప్పర్ సరిగ్గా చింతలముని గుడి దగ్గర ఇంటికి వెళుతున్న పెద్ద సోమప్పను టిప్పర్ ఢీ కొనడంతో అక్కడికక్కడికే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తిమ్మారెడ్డి తన సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతిని పంచనామా కోసం కర్నూల్ ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. టిప్పర్ డ్రైవర్ పరారిలో ఉండగా టిప్పర్ ను అదుపులో కి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్ని ఎస్ ఐ తిమ్మారెడ్డి తెలిపారు.

# బీసీ రుణాలు అర్హులైన వారికి అందజేయాలి

- అవకతవకలు జరుగుతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం
- ఆళ్లగడ్డలో మానసిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి
- భూమా కిషోర్ రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అర్హులైన బీసీ సోదరులందరికీ రుణాలు అందజేయాలని అలాకాకుండా అవకతవకలు పాల్పడితే సంబంధిత బ్యాంకు డీజీఎం లకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి హయాంలో బీసీ రుణాలను 15వేల మంది తీసుకోవడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో 400 మంది లబ్ధిదారులకు బిసి రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాల గురించి అడిగితే అధికారుల నుండి సరైన స్పందన లేదన్నారు. మున్సిపల్ కమిషనర్, బ్యాంకర్లు అర్హులైన వారికి రుణాలు అందజేయాలని బినామీలకు ఇచ్చే ప్రయత్నాలు చేయడం కానీ అవకతవకలకు పాల్పడడం గాని జరిగితే సంబంధిత బ్యాంకు డీజీఎం లకు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. పటణంలోని రామలక్ష్మి కొట్టాల కాలనీలోని అంగన్వాడీ కార్యాలయాన్ని పడగొట్టి ఆ స్థలం లో తెలుగుదేశం నాయకులకు బిల్డింగులు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఒకవేళ భవనాలు కట్టుకున్న వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కూల్చి వేయడం జరుగుతుందని ప్రభుత్వ స్థలాలను దుర్వినియోగం చేసే చర్యలను తాము ప్రోత్సహించమన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు యివ్వాలనుకుంటే ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి అయినా స్థలాలు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రి య మాజీ ముఖ్యమంత్రి, మా నాయకుడు వైఎస్ జగన్ 2.0ను విమర్శించారని , కూ టమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా రాష్ట్రంలో దాడులు జరుగు తున్నాయి అన్నారు. ఆళ్లగడ్డ విషయానికొస్తే అహోబిలం పారువేట ఉత్సవ పల్లకిలో కూడా మీరు రాజకీయాలు చేశారన్నారు. అక్కడికి వెళ్ళవద్దు ఇక్కడికి వెళ్ళవద్దు అని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు. అహోబిలం ప్రధాన అర్చకులు పైనే దాడి చేయడం జరిగిందన్నారు. ఆయన బాధలు నాకు ఫోన్లో వినిపించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డలోని తెదేపా నాయకులకే మీ దెబ్బతో పిచ్చి పట్టేటట్లుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ను నేను ఒకటే కోరుతున్నానని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చాలామంది టిడిపి నాయకులకి ఎమ్మెల్యే అఖిల ప్రియ దెబ్బకు పిచ్చి పట్టేటట్టు ఉందని మీరు ఆళ్లగడ్డకు పిచ్చాసుపత్రి శాంక్షన్ చేయాలని కోరుతు న్నామన్నారు. అఖిలప్రియ కూడా చంద్రబాబును కోరాలని పిచ్చాసుపత్రి ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నించాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలి


ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

**మహానంది, మేజర్న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరు రసాయన ఎరువులను తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం, అలీనగరం గ్రామంలో సాలమ్మ అనే మహిళా రైతు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించే పంటల్లో రసాయన పురుగుల మందుల వాడకాలను తగ్గించాలని జీవామృతమైన ఆవు పేడ, మూత్రాలతో పాడి పంటలను పండించాలని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. విచక్షణా రహిత ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. అవసరమైన వరకే ఎరువులు, యూరియా, పురుగుల మందులను వాడాలని అన్నారు. దేశవాళి వరి రకాలైన కుజ్జుపటాలియా, శివన్ సాంబా, చిట్టిముత్యాలు లాంటి వరి పైరుపై ఆసక్తి చూపుతూ తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న వరి రకాలను సాగు చేయాలని అన్నారు. రబీ పంట వేసే సమయంలో పూర్తి అయిందని పంట నమోదు, ఈకెవైసి చేయించుకోవాలని అన్నారు. సొంత పొలం కలిగిన ప్రతి రైతు ఆధార్ కార్డు, పాస్బుక్, లింక్డ్ మొబైల్ నెంబర్తో వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే 11 అంకెలు కలిగిన రైతు విశిష్ట సంఖ్యను అందిస్తారని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని అన్నారు. భారతీయునికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో రైతుకు ఈ విశిష్ట సంఖ్య కార్డు అంతే ముఖ్యమని అన్నారు. ఇది కలిగిన రైతులకే పంట నష్ట పరిహారం, సబ్సిడి రుణాలు, పిఎం కిసాన్ లాంటి పథకాలు వర్తిస్తాయని అన్నారు. రైతులు ఆలస్యం చేయకుండా ఈ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మహిళా రైతు పండిస్తున్న బొప్పాయి, టమోట, క్యాబేజీ, కంది, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల రకాల పంటలను పరిశీలించి ఆ రైతుకు సూచనలు, సలహాలు చేశారు. వీరి వెంట జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేంద్రా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, గాజులపల్లె పశు వైద్యాధికారి డా.శివానంద్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు కృష్ణకాంత్, తదితరులు ఉన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం



మాట్లాడుతున్న ఏపీఎం అంబమ్మ

**జూపాడుబంగ్లా, మేజర్ న్యూస్ :** మహిళా రైతులు సాధికారత, ఆర్థికాభివృ ద్ధి, పురుషులతో ధీటుగా ముందుకు అడుగులు వేయాలని ఏపీఎం అంబమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ సమావేశాన్ని మంగళవారం ఏపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి కృష్ణా రెడ్డి, యానిమల్ హస్బెండరీ పావని, సెరికల్చర్ కాశీ విశ్వనాధ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం జిల్లా కోఆర్డినేటర్ సురేష్లు పాల్గొని వారి శాఖల నుంచి ప్రభుత్వం రైతులకు అందించే పథకాల గురించి వివరించారు. మహిళలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం వారిని ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేయించేందుకు కృషి చేస్తుందని జిల్లా కోఆర్డినేటర్ సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు కరుణాకర్, ఆయా గ్రామాల రైతు ఉత్పత్తిదారుల సేవా సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

**వెలుగోడు, మేజర్న్యూస్ :** మండలంలోని మాదవరం, మోత్కూరు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి పవన్కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ అమలు ప్రక్రియ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని అన్నారు. తొలిరోజు మండలంలో 114 మందికి విశిష్ట సంఖ్య రైతు సేవా కేంద్రాల ద్వారా జారీ అయినట్లు తెలిపారు. ఆధార్తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 21 అంకెలతో ఎన్రోల్మెంట్ నెంబర్, 11 నెంబర్లతో యూనిక్ కోడ్ను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును కేంద్రం ప్రారంభించిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను పొందాలంటే భూ యజమానులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్లో తప్పనసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. భూ యజమానులు ఆధార్ కార్డ్, ఆధార్ అనుసంధానమైన మొబైల్ నెంబర్తో సంబంధిత రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి, నాగలింగం, విఆర్ఓ తిరుపాలయ్య, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ జంబులాపరమేశ్వరీ ఆలయంలో చండీహోమం



**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణ శివారులోని జంబులాపరమేశ్వరీ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి తిరుమల మహోత్సవం కన్నుల పండుగగా ప్రారంభమైంది. మొదటి రోజు అమ్మవారికి శ్రీసూక్త క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. శారదా జ్యోతిష్య పీఠాధిపతి మాడుగుల నాగేంద్ర శర్మ ఆచార్యత్వంలో చండీ హోమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బుధవారం మాఘశుద్ధ పౌర్ణమి రోజున తిరుణాళ్ళ సందర్భంగా బోనాల పండుగ నిర్వహిస్తారని 13వ తేదీ భక్తుల వినోదం కోసం గాడిదల పందాలను జరుపుతామని చెప్పారు. ఆలయ కమిటీ కార్యదర్శి గాండ్ల జగన్, భక్తులు వేడుకల్లో పాల్గొనాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

**కల్లూరు,మేజర్ న్యూస్ :** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు రూ.8,99,926లు సోమవారం లబ్దిదారులకు పంపిణీ జరిగింది. బిజ్జిల రమాదేవి రూ.35వేలు, అయ్యస్వామి రూ.84,098,కురుపాటి శ్రీరాములు రూ.52,721లు,మిథున్ కార్తీక్ రెడ్డి రూ.6,06, 307లు,పవన్ కుమార్ రూ.1,21,800లుక లబ్దిదారులకు అందచేశారు. ఈ నగదు లబ్దిదారులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రబాకర్ యాదవ్,20వ వార్డు ఇంచార్జ్ పల్లె రఘునాథ్రెడ్డిలు పాల్గొన్నారు.


## తాగునీటి సమస్యను తీర్చిన మాజీ ఐజీ

### రిటైర్డ్ రాయలసీమ రేంజ్ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్


నీటి కొళాయిలను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ ః** ఓర్వకల్లు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్యను రిటైర్డ్ రాయలసీమ రేంజ్ ఐజి,మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ తీర్చారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ట్యాంకును,కొళాయిలను ప్రారంబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నెలరోజుల కిందట మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పర్యటించారని ఈ సందర్బంగా విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థుల దాహార్తిని వారితో పాటు ఇదే పాఠశాల పూర్వపు విద్యార్థి గుట్టపాడు సర్పంచ్ మోహన్రెడ్డి సహాయ,సహకారాలు అందించారని పాఠశాల తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాండురంగ స్వామి,కర్నూలు మాజీ కార్పొరేటర్ సురేంద్ర,ఉపాధ్యాయులు నాగేంద్రమ్మ,భాస్కర్, చంద్రశేఖర్,రాజు,మురళీకృష్ణ,శివప్రసాద్,హరి ప్రసాద్,పద్మజ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపి ఏఈఓల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరెడ్డి


రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ ః** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈఓ)ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించు కుని జిల్లా విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చాంద్భాషా,మనోహర్ల ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పి వరలక్ష్మి, పాల్గొని మాట్లాడుతూ ఏఈఓల రాష్ట్ర కార్యవర్గంలో నాగేశ్వరరెడ్డితో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన రవికుమార్,వై శ్రీధర్,టి భాస్కర్,ఎస్ రియాజ్ భాషాలను ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే వ్యవసాయ ఏఈఓల సమస్యల పరిష్కారం కోసం వారు కృషి చేయాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏఈఓల సమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నాగేశ్వరరెడ్డిన పలువురు శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారుల సంఘం అధ్యక్షులు దస్తగిరి రెడ్డి,ఏపిఎన్జిఓస్ జిల్లా కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు కాశన్న,ఏపి టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం


దుద్యాలలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

● నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మారుమూల గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఎదురుపాడు, దుద్యాల గ్రామాల్లో గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను ఆయా గ్రామ సర్పంచుల సమక్ష్యం లో ప్రారంభించారు. శిలాపలకాలను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా ఉన్న భవనాలను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో సిసి రహదారులకు నిధులు మంజూరు చేయించి రహదారులను వేయడం జరిగిందన్నారు. పింఛన్‌దారులకు పింఛన్‌ను పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రుణాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

కార్యక్రమంలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరీ, పంచాయతీరాజ్ డిఈ గనిబాబు, ఏఈ మద్దిలేటి, గ్రామ సర్పంచు శోభలత, ఎంపీపీ కుసుమలత, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం రంగ, టీడీపీ మండల కన్వీనర్ నారపు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లా రెడ్డి, నారాయణ, శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు మంచి
# పోషకాహారం అందించాలి

● జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతి నిధి :** అంగన్‌వాడి పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అన్నారు. మంగళవారం వెల్దుర్తి,కోడుమూరు,కర్నూలు ప్రాజెక్టుల అంగన్‌వాడి కార్యకర్తలు,సూపర్‌వైజర్లు,ి సిడిపిఓల శిక్షణ కార్యక్రమంను జెసి బి.నవ్య జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు,పొడవులను కొలిచి జాయింట్ కలెక్టర్‌కు చూపించారు. ఈ సందర్భంగా జెసి నవ్య అంగన్‌వాడి సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు,గర్భిణులకు,బాలింతలకు మంచి పోషకాహారాలను అందిస్తోందని కావున మన రాష్ట్ర పిల్లలు,గర్భిణులు,బాలింతలు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్‌వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎలాంటి తప్పులు,పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడి సిబ్బంది అందరు పిల్లల కొలతలు తీసుకుని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నాయా..లేదా..పరీక్షించు కోవాలని ఏమైన అనారోగ్య సమస్యలు ఉంటే స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాలకు తెలియజేయాలన్నారు. పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాలు బాగుండే విధంగా ప్రతిరోజు చర్యలు తీసుకోవాలన్నారు.


చిన్నారి ఎత్తు,బరువును పరిశీలిస్తున్న జెసి నవ్య

అలాగే పోషణ ట్రాక్టర్ పిల్లల పొడవు,బరువు నమోదు చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,వెల్దుర్తి,కర్నూలు ప్రాజెక్టులకు చెందిన సిడిపిఓలు వరలక్ష్మమ్మ,అనురా . దమ్మ,మద్దమ్మ, బాలమ్మ,నరసమ్మ,అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండెల్లో ఘంటసాలకు శాశ్వత స్థానం

**- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** మూడు రోజుల నుంచి జరుగుతున్న ఘంటసాల ఆరాధన ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి. మంగళవారం రాత్రి హైదరాబాద్ కళాకారులతో సంగీత విభాగం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఘంటసాల తన గానంతో పాటలతో తెలుగువారి మనసును దోచుకున్నాడు అని తెలిపారు ఇప్పటికీ ప్రతి పల్లెలో ఆయన పాటలు మారుమోగుతుంటాయన్నారు మూడు రోజుల నుంచి వివిధ ప్రాంతాల నుంచి గాయకులు వచ్చి గంటసాలను గుర్తు చేసుకుంటూ పాటలు పాడుతూ ప్రేక్షకులను అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త బీవీ రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు ఇప్పటికీ మర్చిపోలేమ న్నారు రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొంటాం నివాళులర్పించా రూ ఈ కార్యక్రమంలో ఘంటసాల గాన కళా సమితి సంయుక్త నిర్వహణలో జరిగింది ఈ సందర్భంగా శ్రీమతి వాణికుమారి శ్రీమతి వీరలక్ష్మి పి రవీందర్ డాక్టర్ వి ఎస్ మూర్తి డాక్టర్ సతీష్ కెవి రావు నిర్వహణలో వివిధ సినిమాల నుంచి ఘం టసాల ఆలపించిన పాటలను ఆలపించారు ఘంట సాల పాటలు నృత్యం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య ఆర్జా రామకృష్ణ కేజీ గంగాధర్ రెడ్డి డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి మహబూబ్ భాష త్రీటౌన్ సిఐ శేషయ్య తదితరులు పాల్గొన్నారు మూడు రోజులపాటు సహకరించిన అందరికీ పత్తి ఓబులయ్య కృతజ్ఞతలు తెలిపారు కళాక్షేత్రం సభ్యులు ఇనాయతుల్లా సివిరెడ్డి గురు మూర్తి బాలవేంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి యాగంటేశ్వరప్ప పాల్గొన్నారు.

## పదో తరగతి బాలిక మతీనాకు అభినందనలు


విద్యార్థినిని మతీనాను అభినందిస్తున్న జిల్లా విద్యా శాఖాధికారి శ్యామ్యూల్ పాల్

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర విద్యా శాఖ వెలువరిస్తున్న మనబడి మాసపత్రికలో కర్నూలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఉర్దూ)కు చెందిన 10వ తరగతి బాలిక ఎన్ మతీనా కవిత ప్రచురి తమవడం పట్ల విద్యా శాఖ తరుపున జిల్లా విద్యా శాఖ అధికారి శ్యామ్యూల్ పాల్ అభినంద నలు తెలియజేశారు. ఉర్దూ మాధ్య మానికి సంబం . దించిన ఉన్నత పాఠశాలలో రెండో మాధ్యమంగా తెలుగు చదివి తెలుగు భాషా సాహి త్యాలలో ప్రతిభ కనబరచడం విశేషం. ఇందుకు ప్రధానోపాధ్యాయులను,ఉ పాధ్యాయులను అభినందిస్తున్నామన్నారు. మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రతిక మనబడిలో మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు


హైవే అథారటీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ నియోజకవర్గం, బేతంచెర్ల మండల పరిధిలోని రంగాపురం గ్రామ ప్రజలు, రైతుల అభ్యర్థన మేరకు నేషనల్ హైవే అథారటీస్ అధికారులతో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి చర్చించి రహదారిని దాటడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీంతో హైవే అథారటీస్ అధికారులు వెంటనే ఈ అభ్యర్థనను అంగీకరించారు. అనంతరం రైతులు, ప్రజలు ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ కోసం..వ్యాపారవేత్తగా సేవలను అందిస్తున్నాను


సత్కార కార్యక్రమంలో శేషగిరి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** టీడీపీ కోసం వ్యాపారవేత్తగా నా వంతుగా సేవలను అందిస్తున్నానని పార్టీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి అన్నారు.బాలాజీ పెట్రోల్ బంక్ 20 ఏళ్ళ పూర్తీ కావడం,నా జన్మదిన వేడుకలకు సేవలందించిన టీమ్ సభ్యులను అభినందిస్తు వారికి శాల్వ కప్పి పూలమాలను వేసి సత్కరించారు.ఈ సందర్బంగా శేషగిరి మాట్లాడుతు పార్టీ అభ్యున్నతికి అహర్నీసలుగా కృషి చేస్తున్నాని చెప్పారు.వేడుకలకు వచ్చి శుభాకాంక్షలు తెలిపినా పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,బంధువ ర్గాల వారికి ఆయన ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. సత్కర కార్యక్రమంలో తోక వెంకటేశ్,తుంబళం సిద్దప్ప,ఖాదర్, బాస్కర్,లక్ష్మన్న,మల్లికార్జున,వంట మనుషులు,పెట్రోల్ బంక్ సిబ్బంది,వివిధ గ్రామాల కార్యకర్తలు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థాన ప్రకటన



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** 19వ తేదీ బుధవారంనాడు స్వాతీ నక్షత్రం ఉం దని దేవస్థానం వ్యవస్థాపక ట్రస్టు అధ్యక్షుడు, అర్చకులు శ్రీబాలిశెట్టి పావన నరసింహ మూర్తి తెలియజేశారు. కొంత మంది నరసింహస్వామి దేవస్థా నం పేరు మీద ధూపదీప నైవేద్యాలకు దరఖాస్తు చేసినట్లు తెలిసిందని వారు తరువాత అప్లికేషన్‌ను వెనక్కు తీసుకు న్నారని ఈ వి . దంగా బయటి వ్యక్తులు చేస్తే చట్టం తనపని చేసుకొని పోతుం దన్నారు. స్వాతిరోజు ఉదయాన్నే తులసీద లాలతో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతా యని అన్నప్రసాద వితరణ కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## యాగంటిలో మరుగుదొడ్ల నిర్వహణ వేలం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఈ నెల 15వ తేదీన ఉదయం 11గంటలకు మరుగుదొడ్ల నిర్వహణ , లైసెన్సు హక్కు కొరకు సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.ఒ చంద్రుడు తెలిపారు. ఆసక్తిగల వారు రూ.50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చున న్నారు. మరిన్ని వివరాలకు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

## డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు..!

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** పోటీ పరీక్షలు,ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలు వస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మంగళవారం ఓ పత్రికటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏ ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలు కూడా మద్య వర్తుల ద్వారా రావని,నిరుద్యోగ యువతీ,యువకు లు మద్య దళారులను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవ ద్దన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ముందస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు.

సూర్య



## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ విద్యార్థులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 9వ తేదీన ఆళ్లగడ్డలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలోశ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించి ఈనెల 21 ,22 ,23 తేదీలలో తిరుపతి జిల్లా చంద్రగిరిలో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయిక్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థులు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలకు మాత్రమే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపిక అయ్యేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇలాంటి క్రీడలు శారీరక మానసిక దృఢత్వం తో పాటు భవిష్యత్తులో ఉద్యోగ విషయంలో ఎంతో సహాయపడతాయని తెలియజేశారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రమ్య రెడ్డి విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రానున్న వేసవిని పురస్కరించుకొని మండలంలోని గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ముందుగా అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో జరిగే అభివృద్ధికి సంబంధించి సర్వసభ్య సమావేశంలో వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అన్ని గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని ప్రజాప్రతినిధులుగా తాము సహకరిస్తామన్నారు. ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో నిరంతరం జరిగేలా ఉపాధి హామీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి కొరకు తాము పని చేయడం జరుగుతుందన్నారు. అధికారులందరి సహాయ సహకారాలతో ఆళ్లగడ్డ మండలాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## రావూస్ కళాశాల మహిళా విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బీకామ్ ఆనర్స్ మరియు బిబిఏ ఆనర్స్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ మహిళా విద్యార్థులు కళాశాల వాణిజ్య శాస్త్ర శాఖ విభాగపు ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనలో భాగంగా మాధవరంలోని మారుతీ ఇస్పాట్, ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ లయోటి కంపెనీని సందర్శించారు. ఈ కంపెనీలో పనిచేసే ఉన్నతాధికారులైన సేఫ్టీ డిపార్ట్మెంట్ హెడ్ రాజు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్ హెడ్ మోహన్ రెడ్డి, అకౌంట్స్ డిపార్ట్మెంట్ హెడ్ శంకర్ కంపెనీకి సంబంధించిన లక్ష్యాలు, పనితీరు గురించి విద్యార్థులకు సమాచారం ఇస్తూ వస్తువు తయారు చేయడంలో కావలసిన ముడి పదార్థం దాని అవసరత,యంత్రాల పనితీరు,ఐరన్ ఉష్ణోగ్రత మరియు తయారీ విధానం, కంపెనీలో జరిగే వివిధ వ్యాపార లావాదేవీలకు సంబంధించిన అకౌంట్స్ పద్ధతులు, కంపెనీలో విద్యుత్ శక్తి ఉపయోగ విధి విధానాలు అలాగే కంపెనీలో పని చేసే ఉద్యోగుల ప్రవర్తన వైఖరి, సమయపాలన జీతభత్యాలు,అలవెన్స్ మొదలైన అంశాలపట్ల మహిళా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తర్వాత కళాశాల మహిళా విద్యార్థులు మాట్లాడుతూ క్షేత్ర




స్థాయి పర్యటన ద్వారా కంపెనీని దర్శించి కంపెనీకి సంబంధించిన లావాదేవీలు, యంత్రాల పనితీరు వివిధ అకౌంట్స్ పద్ధతులతో పాటు అనేక అంశాలు కంపెనీ ఉన్నతాధికారులు తమకు తెలియజేశారని అలాగే క్షేత్రస్థాయి పర్యటనకు మమ్మల్ని ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి మరియు అధ్యాపకులకు ధన్యవాదాలని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కంపెనీ క్షేత్రస్థాయి సందర్శనకు కళాశాల కామర్స్ విభాగాధిపతి విజయ్ కుమార్, కామర్స్ సీనియర్ లెక్చరర్ వీరేష్ లతోపాటు బీకామ్ మరియు బిబిఏ మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య రాకుండా చూడండి..ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



రైతు బరోసా కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**గడివేముల ,మేజర్ న్యూస్:** గ్రామాలలో నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు మండలప్రజలకు అందుబాటులో ఉండివాటి సమస్యలను మరియు గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. మండలంలోని నిలిచిపోయిన 4 అంగన్వాడి భవనాల పనులను వెంటనే మొదలు పెడతామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఏప్రిల్ నెలలో వచ్చే నిధులతో రైతులకు ఉపయోగపడేలా పొలాలకు వెళ్ళటానికి రస్తా ను పూర్తి చేస్తామన్నారు. అలాగే స్మశానలకు కాంపౌండ్ వాల్ ను నిర్మించుకోవచ్చు అన్నారు. గడివేముల మండలంలో ఉపాధి పనుల లో భారీగా అవినీతి జరిగిందని డిసెంబర్ నెలలో జరిగే సోషల్ ఆడిట్ బయటపడిందని తెలిపారు. ఉపాధి పనులలో ఫీల్డ్ అసిస్టెంట్ 10,000 రూపాయలకు అవినీతికి పాల్పడిన రూ. 25 వేలకు టెక్నికల్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడిన రూ. 50వేలు ఏపీఓ అవినీతి పాల్పడిన ఉద్యోగం నుండి తొలగించవచ్చని సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు. కొర్రపోలూరు గ్రామంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ పొలాలు మరియు దేవుని పొలాలు కబ్జాకు గురయ్యాయని ఆన్లైన్లో ఒకరు ఉంటే పొలం సాగులో ఒకరు ఉంటారని పొలం సాగులో ఒకరుంటే ఆన్లైన్లో ఒకరు ఉంటారని కబ్జాకు గురైన పొలాలను సర్వే నిర్వహించి నిజమైన రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 36వ కోట్ల రూపాయలతో అలుగునూర్ రిజర్వాయర్ నిర్మాణానికి పనులను త్వరగా మొదలు పెడతామని తెలిపారు. గడివేములలో ట్రాఫిక్ సమస్య ఉన్నందువల్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించామని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు. కరిమద్దల గ్రామానికి చెందిన మూడు పొదుపు లక్ష్మి గ్రూపులకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ40 లక్షల చెక్కులను గ్రూప్ సభ్యులకు అందజేశారు. కొరటమద్ది గ్రామంలో దొడ్డి స్థలాన్ని గత ప్రభుత్వంలో ఆక్రమించుకున్నారని ఆక్రమించుకున్న స్థలాన్ని గ్రామానికి ఉపయోగపడేలా చూడాలని కొరటమద్ది గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణమాచారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మండలంలోని దాదాపు రూ. కోటిలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మరియు రైతు భరోసా భవనాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రం నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెలుగు దేశం పార్టీ రైతుల పార్టీనని కంది పంట వేసుకున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ, జడ్పీటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, వంగాల మురళీమోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, జయం త్ రెడ్డి, బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కం ది శ్రీనివాసులు, రాచమల్లు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, షణ్ముఖ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారాంరెడ్డి, నారాయణరెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలుతెలుగుదేశంపార్టీనాయకులు పాల్గొన్నారు.

## బర్డ్స్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మలేరియా అధికారి



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు ముత్యాలపాడు గ్రామ పరిధిలోని బర్డ్స్ స్కూల్ కాంపస్‌ను అక్మకంగా సందర్శించడం జరిగినది క్యాంపస్ ఆయాగా పనిచేయుచున్నయం పెద్దక్క అను ఆమెకు డెంగీ వ్యాధి వున్నట్లు తేలడంతో ఆమెను పరామర్శించడానికి రావడం జరిగినది. కాని ఆమె జనవరి 8వతేదీనుండి కడప జిల్లా యర్రగుండ్లలో నివాసము వున్నట్లు నిర్ధారించుకొని ఆమె వివరములను కడపజిల్లా మలేరియా ఆధికారికి పంపడం జరిగింది. స్కూలు "క్యాంపస్ నందు క్వార్టర్స్ గల ఇళ్ళన్న పైరథవ్త (స్ప్రే) చేయించి నీరునిలు కువున్న ప్రాంతాలను గుర్తించి అబేట్ ను పిచికారి చేయించడం జరిగినది. నీటితొట్లకు శుభ్రం చేయించడంబి పరిసరాలలోతన్న చిప్పలు, ప్లాస్టికి పాత పేపర్లు పాతవస్తువులన్నీ కాల్పించడం. జరిగినది. ఇందు వెంట అళ్ళగడ్డి సంయూనిట్ అధికార శివచంద్రరెడ్డి అరోగు విస్తరణ వెంకటేశ్వరు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏఎన్ఎం సుభాషిత్, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు పి.హెచ్ సి ని 30 పడకల ఆస్పత్రిగా మార్చండి..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో ప్రస్తుతం5పడకల ఆస్పత్రిని 30పడకల ఆస్పత్రిగా మార్చాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు బాస్కర్ యాదవ్. సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఐదు పడకల ఆస్పత్రిగా ఉండేదని దీన్ని 30పడకల ఆస్పత్రిగా మార్చాలని గతంలో ప్రజాప్రతినిధులు. జిల్లా వైద్యాధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా ఏఒక్కరు పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ప్రసవ సమయంలోసరియైన పడకలు లేక గర్భిణులు. వైద్యులు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని వారు తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిలో సరియైన విద్యుత్ సరఫరా లేక రోగులు అనేక ఇక్కట్లుకు గురవుతున్నా వైద్యులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని. చాలి చాలని గదులతో సిబ్బంది కూడా సమస్యలతో వారు సతమతమవుతున్నాట్లు చెప్పారు. అధేవిధంగా వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి పెద్దకడుబూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న ఉన్న సమస్యతో పాటు 30పడకల ఆస్పత్రిగా మార్చాలని సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈసమావేశంలో ఎఐకెఎస్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అంజినయ్య. ఎఐవైఎఫ్ తాలూకా నాయకులు జాఫర్ పటేల్. తిక్కన్న. ఇర్ఫాన్ పటేల్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూనిక్ కోడ్ తప్పనిసరి – వ్యవసాయ అధికారి



రైతులకు తెలియజేస్తున్న ఏఓ

**పత్తికొండ, మేజర్ న్యూస్:** ప్రతి రైతు గుర్తింపు సంఖ్య యూనికోడ్‌ను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట్ రాముడు పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ మండలంలోని పులికొండ, దూదేకొండ, పందికోన, దేవన బండ, జూటూరు గ్రామాలను సందర్శించి అన్ని రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 25లోపల గ్రామాల్లో ఉన్న రైతులందరూ సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్, అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి**



విద్యార్థులు రాస్తున్న పరీక్షను పరిశీలిస్తున్న డిఈఓ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** 10వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి మార్కులు వచ్చేలా చూడాలని అన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్ర నిర్మాణానికి చర్యలు



చెత్త నుండి సంపద కేంద్ర నిర్మాణం చేపట్టిన అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మంగళవారం చెత్త నుండి సంపద కేంద్ర నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. గత వారంలో స్థల సేకరణ జరుగగా నేడుషెడ్ నిర్మాణనికి స్థానిక పిఎస్. సునీల్ రాణి, ఉపాధి హామీ ఈసి, సర్పంచ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి కొలతలు ఇవ్వడం జరిగిందని ఈఓఆర్డీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పిఎస్. సునీల్ రాణి, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అసంపూర్తిగా భవన నిర్మాణం

- మైనార్టీ ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి రూ.3.92 కోట్లు మంజూరు
- ముందుకు సాగని పనులు - పట్టించుకోని అధికారులు





పెద్దవంగలిలో అసంపూర్తిగా ఉర్దూ ఐటిఐ కళాశాల భవనాలు

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** గత వైసీపీ పాలనలో చేపట్టిన మైనార్టీ ఐటీఐ కళాశాల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి.భవన పనులు పూర్తి చేయకుండా వది లేశారు. దీంతో భవనాల చుట్టూ ముళ్ల కంపలతో నిండుకున్నాయి. వైసీపీ పాలనలో రూ.3.92 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకునాటి ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, నాటి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి భూమి పూజ చేశారు. హాస్టల్ వసతి, విద్యాబోధన కోసం 16 గదులు ఉండేలా భవన పనులు చేపట్టారు. ఫ్లోరింగ్ చేయకుండా వదిలేశారు. బిల్లులు రాకపోవ డంతో కాంట్రాక్టర్లు అర్ధాం తరంగా పనులు నిలిపి వేశారు, పాలకులు, అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న మైనార్టీ ఐటీఐ కళాశాల భవనపనులు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకరావాలని గ్రామస్థులు కోరుతున్నారు.


# శనగ పంటలో పంటకోత కోత ప్రయోగం



శనగ పంటలో పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ ఆధ్వర్యంలో శనగ పంటలో పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఎ.డి ఈ. ఓబులేసు (సూపర్వైజర్) ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు చైతన్య కుమారి శనగ పంట పొలంలో పంటకోత ప్రయోగము 5.5 మీటర్లలో చేయడం జరిగింది. మొదటి పంటకోత ప్రయోగం దిగుబడి 3.950కేజీలు 5.5మీటర్లలో మరియు రెండవ పంటకోత దిగుబడి 2.975కేజీలు (5.5ఎం)లలో శనగ పంట దిగుబడి రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఎ.డి ఈ. ఓబులేసు, దొర్నిపాడు మండల ఎ.ఎస్.ఒ రామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీళ, వ్యవసాయ శాఖ సిబ్బంది, వి.ఆర్.ఒ నాగే ష్, వి.ఆర్.ఎలు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు వైస్ ఛైర్మెన్‌కు సన్మానం



వైస్ ఛైర్మెన్ నరసప్పను సన్మానిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బండా నరసప్పను మంగళవారం 15వ వార్డు ఇంచార్జ్ ఉర్దూ ఘర్ చైర్మన్ దాదాసాహెబ్ ఘనంగా సన్మానించారు. టౌన్ బ్యాంకు ఎమ్మిగనూరు ప్రాంత పేదల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల వారికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి గౌరవించారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీవీ సహకారంతో బ్యాంకు అభివృద్ధికి నరసప్ప కృషి చేస్తారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. పలువురు నరసప్పకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వం మద్ధతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్:** రైతులు పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధర కల్పించి రైతన్నలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి పి. పంపన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందన్నారు. నష్టాలు వస్తున్నందున భవిష్యత్తులో వ్యవసాయం చేయడానికి రైతులు ఎవ్వరూ ముందుకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిరప, వేరుశనగ, కంది పంటలకు మద్ధతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు.

# శ్రీశైలంలో యువతిని కాపాడిన పోలీసులు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆత్మహత్య చేసుకునేందుకు శ్రీశైలం వచ్చిన పోలీసులు కాపాడి వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.శ్రీశైలం సిఐ జి.ప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా మోచర్ల గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి అనే యువతి ఆత్మ హత్య చేసుకున్నందుకు శ్రీశైలం వచ్చిందన్నారు.పాతాళ గంగ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుంటే పోలీస్ సిబ్బంది గురవయ్య,నాను నాయక్, నాగవేణిలు ఆ యువతిని పట్టుకొని విచారించి తగు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించటం జరిగిందన్నారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య ..రైతులకు విశిష్ట గుర్తింపు

-ఫార్మర్ రిజిస్ట్రీని ప్రారంభించిన కేంద్రం
-ఆధార్ తరహాలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య
-పథకాలు, ప్రోత్సాహకాలు పొందేందుకు ఇది కీలకం నంద్యాల మండల
-వ్యవసాయ శాఖ అధికారి ఈ. ప్రసాద రావు



వ్యవసాయ శాఖ అధికారి. ఈ. ప్రసాదరావు

**నంద్యాలటౌన్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి మరింత చేరువ చేయడానికి ఆధార్ తరహా ప్రత్యేక కార్డులు జారీ చేస్తుంది .ఇది వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం) సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. ఆధార్ కార్డు తరహాలో ప్రతి రైతుకు ఒక యూనిక్ కోడ్(యూసీ) కేటాయించేందుకు చర్యలు ప్రారంభించారు. మన రాష్ట్రంలో ఈ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. ఫార్మర్ రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలో ప్రత్యేక కార్డును జారీ చేస్తుంది. ఇది రైతుకు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుంది. నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పేర్లు నమోదు ప్రారంభించారు.ఇప్పటికి నంద్యాల మండలంలో దాదాపు 1000మందికి పైగా రైతులు నమోదు చేసుకున్నారు. **బహుళ ప్రయోజనాలు :** రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అన్ని పథకాలను ఈ యూనిక్ కోడ్‌తో అనుసంధానం చేస్తారు. ఈ కోడ్ నంబర్‌ను యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేస్డ్ ఆథంటికేషన్, పీఎం కిసాన్, తదితర వాటికి అనుసంధానిస్తారు. ఈ ఐడీ నంబరును ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింకుతో కూడిన సేవలను పొందవచ్చును. దీని సాయం తో దేశంలో ఎక్కడైనా రుణ అర్హత, రుణ బకాయిలు ఇతర సంక్షేమ పథకాల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. వ్యసాయ రంగంలో అన్ని సంక్షేమ పథకాలకు దీనిని తప్పనిసరి చేయనున్నారు. పండించిన పంటలకు మద్దతు ధర పొందేందుకు, మార్కెట్‌లో సులువుగా విక్రయించుకునేందుకు ఉపయోగపడుతుంది. ఎరువుల సరఫరా, లభ్యత, పంట రుణాల వివరాలుతెలుసుకునేందుకు ఉప యోగపడుతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే సత్వర పరిహారం అందుతుంది. **నమోదు విధానం:** రైతులు తమ ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత ఫోన్ నంబర్, భూమి రికార్డుల వివరాలతో సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలి. రైతుల ఎదుటే ఆయా వివరాలను సిబ్బంది అప్‌లోడ్ చేస్తారు. రైతుల ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన ఫోన్‌కు వచ్చే ఓటీపీ నంబరు చెబితే నమోదు చేస్తారు.

# ప్రతి భూ యాజమాని రైతుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

-మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్



ధఅవగాహన కల్పిస్తున్నా ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాల నందు మంగళవారం మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా చింతామానిపల్లె రైతు సేవ కేంద్రం, స్థానిక మండల రైతు సేవ కేంద్రం లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఒక బృహత్తరమైన కార్యక్రమమని తెలిపారు. పట్టాదారు పాసుబుక్కు కలిగిన ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఏర్పాటు చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా వ్యవసాయ శాఖ శ్రీకారం చుట్టిందని వ్యవసాయ అధికారి తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి రైతు గ్రామంలో సొంత భూమి కలిగి పట్టాదారు పాసుబుక్కు కలిగివున్నా భూ యజమానులు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని ప్రతి రైతుకు ఈ జారీ చేసే యూనిట్ ఐడి 11 అంకెలతో కూడిన ఒక యూనిట్ ఐడి వస్తుందని ఈఐడి పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు ,రుణాలు ,పంట బీమా, నష్టపరిహారం వంటి పథకాలను అనుసంధానం చేస్తారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ యొక్క రైతు రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని ఇందుకు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జి సంప్రదించి పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హిమబిందు, విఏఏలు, ఆసిఫ్, ప్రవీణ్ ఎంపీఈ ఓ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి - ఎ.ఒ వి. ప్రమీళ



మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీళ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వార వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ (భారత ప్రభుత్వం) సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమమని ఆమె తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలోని ముఖ్యాంశాలు రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తరువాత భూమిగల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయానికి సంబంధించిన సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పని చేస్తుందని ఆమె తెలిపారు. ఈ అధికారిక గుర్తింపు సంఖ్య ద్వార కలిగే ప్రయోజనాలు అర్హులైన రైతులను గుర్తించడం వారికి ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ సబ్సిడీలు , పంటల భీమా వంటి ప్రయోజనాలను పొందేలా చేస్తుందని తెలిపారు. గ్రామంలో లేని రైతులు గ్రామ ఆర్.ఎస్.కె సిబ్బందిని ఫోన్‌లో సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కావున మండలంలోని ప్రతి ఒక రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాషా

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** వ్యవసాయ పొలాలు ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాష అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాలలో మంగళవారం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు విశిష్ట సంఖ్యతో వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత రైతులకు అందుబాటులోకి కేంద్ర, రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూ అధారిత వ్యవసాయ రాయితీ పథకాలైనటువంటి పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ , రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. కావున గ్రామాలలో గల రైతుసేవా కేంద్రాల సిబ్బందిని రైతులు సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. నమోదు చేయించుకోవడానికి రైతులు వారి యొక్క ఆధార్‌కార్డు నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరాలు(పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బి) తీసుకొని గ్రామంలోని రైతు సేవా సిబ్బందిని కలిసి రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు.



నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారి

సూర్య



ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి

# భద్రతా చర్యలు తీసుకోవాలి..!

– కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ భాషా

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా నేషనల్ హైవే,ఆర్అండ్బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవేల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు,రంబుల్ స్ట్రిప్స్,స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీంతో వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే,వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. కోడుమూరు రోడ్డులో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల సమావేశానికి వచ్చే ముందు రహదారులు భద్రతకు సంబంధించి మరమత్తులు ఎక్కడ చేయాలి,మన పరిధిలో చేయగలిగినవి ఏవి,ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో సరైన అంచనా,నివేదికలతో రావాలని కలెక్టర్ ఆర్అండ్బి ఎస్ఈని ఆదేశించారు. అలాగే ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డుకు సంబంధించి త్వరితగతిన భూ సేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవేకి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు తప్పకుండ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పి నేషనల్ హైవే అధికారులకు తెలిపారు. నేషనల్ హైవేలపై కొన్ని బ్లింకర్‌లు లేవని,డార్క్‌గా ఉందని,మల్టీ కలర్ బ్లింకర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,ఆర్అండ్బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి,పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రరెడ్డి,డిటిసి శాంతకుమారి,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏఓ సింధు సుబ్రమణ్యం,నేషనల్ హైవే పిడిలు తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం చెంచుకాలనీలో 167 గృహాలు మంజూరు

– నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి, పాల్గొన్న ఎమ్మెల్యే గౌరుచరిత

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చెంచు గిరిజన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొనేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం మండల కేంద్రంలోని చెంచుకాలనీని స్థానిక ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డితో కలిసి కలెక్టర్ సందర్శించారు. హౌసింగ్ పీడీ హరిహరగోపాల్, డ్వామా పీడీ వెంకటసుబ్బయ్య, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరయ్యాయని మంజూరైన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొనేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.39లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుల్లో ఉన్న మహిళలకు రూ.35వేల నుంచి రూ.లక్ష వరకు గృహాలు నిర్మించుకొనేందుకు రుణ సౌకర్యం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. చెంచుకాలనీలో ఇప్పటికే 10ఇళ్ళ నిర్మాణాలు చేపట్టారని మరో పది గృహాలకు ఎమ్మెల్యే కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావాలన్నారు కాలువలు, తాగునీటి వసతి, వీధిలైట్లు తదితర మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్‌లేని కాలనీవాసులకు ఆధార్ ఇప్పించే మార్గం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు



పాణ్యం చెంచుకాలనీలో ఎమ్మెల్యే గౌరుచరితో కలిసి పర్యటిస్తున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి

# అబ్దుల్ సత్తార్ క్షమాపణ చెప్పాలి

- పాత్రికేయులపై అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యలను ఖండించిన ఎపియుడబ్ల్యూజే
- సమాజం తలదించుకునేలా సత్తార్ వ్యాఖ్యలు
- ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో సబ్ రిజిస్టర్‌గా పని చేస్తూ సస్పెండ్ అయిన అబ్దుల్ సత్తార్ పాత్రికేయులను కలసి క్షమాపణ చెప్పాలని ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు డిమాండ్ చేశారు. అబ్దుల్ సత్తార్ పాత్రికేయులపై చేసిన వ్యాఖ్యలను ఎపియుడబ్ల్యూజే తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో పాత్రికేయులపై అబ్దుల్ సత్తార్ తిట్ల... బూ... పురాణంపై ఎపియుడబ్ల్యూజే నంద్యాల జిల్లా కమిటి నిర్వహించిన పాత్రికేయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామకృష్ణ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ ఆధ్వర్యంలో ఎపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మధుబాబు, కార్యదర్శి ఉస్మాన్ బాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్‌సత్తార్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. సస్పెండ్ అయిన అబ్దుల్ సత్తార్ కార్యాలయంలో ఉండి పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉండిందన్నారు. అలా కాకుండా జర్నలిస్టులను దూషించడం తప్పన్నారు. ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని అబ్దుల్‌సత్తార్‌కు హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఇద్దరు ఎమ్మెల్యేలు జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. శ్రీనివాస్, జయరాంలు పాత్రికేయులపై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కమిటి తీవ్రంగా తప్పు పట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరు ఎమ్మెల్యేలను మందలించారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులపై అనవసర వ్యాఖ్యలు, కక్షపూరితంగా వ్యవహరించరాదన్నారు. ఒకవేళ జర్నలిస్టులు అసత్యాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా కాకుండా అనుచిత వ్యాఖ్యలను చేస్తే ఎపియుడబ్ల్యూజే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందన్నారు. జర్నలిస్టులు తప్పు చేస్తే తెలియజేయాలని కోరారు. అబ్దుల్ సత్తార్ జర్నలిస్టులను ప్రత్యక్షంగా కలసి క్షమాపణలు చెప్పాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులపై అబ్దుల్ సత్తార్ చేసిన వ్యాఖ్యలను ఎపియుడబ్ల్యూజే నంద్యాల జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ మాట్లాడుతూ అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యలు పాత్రికేయులను కించపరచేలా ఉన్నాయన్నారు. ఎంతో కష్టపడి పని చేస్తున్న పాత్రికేయులను అబ్దుల్ సత్తార్ అసభ్యపదజాలం వాడటాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఎపియుడబ్ల్యూజే డిమాండ్లపై అబ్దుల్ సత్తార్ స్పందించకపోతే రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. సమావేశం జరిగే సమయంలోనే అబ్దుల్ సత్తార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యామ్‌సుందర్‌లాల్ ద్వారా రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావుతో మాట్లాడారు. పాత్రికేయులంటే గౌరవం ఉందని, ఏది ఏమైనా పాత్రికేయులు మనసు నొచ్చుకొని ఉంటే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

# స్మశాన వాటిక సమస్యపై సబ్ కలెక్టర్ విచారణ

- ఇరువురి పెద్దలతో చర్చించిన సబ్ కలెక్టర్
- చట్నేహళ్ళి గ్రామాన్ని సబ్ కలెక్టర్ సందర్శన



113స్మశాన వాటికను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని చట్నేపల్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక సమస్యలను తీర్చాలంటూ, సోమవారం బీసీ సామాజిక వర్గం దళిత సామాజిక వర్గం ఇరువురు వేర్వేరుగా కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్ బాషకు వినతిపత్రాలను సమర్పించారు. అలాగే ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు దళితులు వినతిపత్రం సమర్పించారు. అందులోభాగంగానే స్మశాన వాటిక సమస్యపై విచారణ నిమిత్తం ఆదోని సబ్ కలెక్టర్‌ను ఆ గ్రామాన్ని సందర్శించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష ఆదోని సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చే శారు. సబ్ కలెక్టర్ ఎమ్మిగనూరు డిఎస్పీతో కలిసి మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయంలో చట్నేపలిలో ఇరువర్గాల పెద్దలను పిలిపించి వివరాలను అడిగి విచారణ చేపట్టారు. అనంతరం చట్నేపల్లి గ్రామానికి చేరుకొని సర్వే నెం.113, 125, 126 స్మశాన వాటిక భూములను పరిశీలించారు. సర్వే నెం.125, 126 భూములకు రస్తా ఆక్రమణకు గురికావడంతో స్మశానవాటికకు ర స్తా లేకపోవడంతో పొలంగట్టుపై వెళ్ళి స్మశాన వాటికను సందర్శించారు. అనంతరం గ్రామ పెద్దలతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నివేదికను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామస్తులందరికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మంత్రాలయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు నేతృత్వంలో మంత్రాలయం, కోసిగి, సిఐలు రామాంజులు, మంత్రాలయం ఎస్.ఐ శివాంజల్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి, మండల సర్వేయర్ ఆశోక్, విఆర్ఓ భీమన్న, పోలీస్ సిబ్బంది, గ్రామ ఇరువర్గాల పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ మారడం లేదు – ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచా ర ం నిజం లేదని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మం డలంలోని రాంపురం గ్రామంలో స్వగృహంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సోషల్ మీడియాలో పార్టీ మారుతున్న ట్లు ప్రచారం జరుగుతుందని అది అబ ద్ధమని ఖండించారు. తాము వైఎస్సార్ పార్టీలో ఉంటామని, వై.ఎస్. జగన్ వెంటే నడుస్తామన్నారు. వ్యక్తిగత సమస్య వలన పార్టీ కార్యక్రమాలకు కొంత దూరంగా ఉన్నామేతప్ప పార్టీ మారే ఆలోచన లేదన్నారు. నాతోపాటు నా కుటుంబ సభ్యులు, మండల నాయకులు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నానన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో పార్టీలోకి చేరిన ఎప్పటికీ వై.ఎస్‌కుటుంబం వెంటే ఉంటామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రి పదవి వద్దనుకొని నియోజకవర్గ అభివృద్ధికోసం ఈ నిధులను తీసుకొచ్చామని వివరించా రు. వైసీపీ హయాంలో మంత్రి పదవి రాలేదన్న అసంతృప్తి ఎప్పటికీ లేదన్నారు. ఎవరు ఎన్ని ప్రచారాలు చేసిన వైసీపీని వీడే ప్రసక్తే లేదన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయిలను చెల్లించాలి..!

– నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్ .రవీంద్రబాబు

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** నగరంలోని వ్యాపార మరియు వాణిజ్య సముదాయముల యజమానులు మీ షాపు యొక్క ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయిలను ఈ నెల 28వ తేదీలోపు చెల్లించి ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ తీసుకోవలని నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్ రవీంద్రబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార మరియు వాణిజ్య సముదాయాల యజమానులందరు తమ దుకాణ ట్రేడ్ లైసెన్స్ ఫీజును నగరపాలక సంస్థ నందు చెల్లించి కర్నూలు నగర అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎవరైనా ట్రేడ్ లైసెన్స్ చెల్లించని యడల కార్పొరేషన్ యాక్ట్-1965ప్రకారం సదరు షాపును మూసివేయబడునని మరియు బకాయి ఉన్న ట్రేడ్ లైసెన్స్ ఫీజును చట్టప్రకారంగా వసూలు చేయబడునని తెలిపారు.